


# ప్రేమసందేశం

— పైడిపల్లి నిర్మల

(గత సంచిక తరువాయి)

* * *

వెన్నెల వేడిగా వుంది. విందు ఆరోగ్యం. యవ్వనం మనసుని ఆరాటపెట్టే ప్రేమ. ప్రవహించే నదీ చైతన్యం నాలో ... ఈ వెన్నెల ఎలా తరుగుతుంది. ఎప్పుడు చల్ల పడుతుంది? డాటరు బాబూ''

ఉలిక్కి పడ్డాను. కొండ దిగువకు, ఎగువకు దాదాపు మధ్యలో వున్నాను నేను. కొండ ఎగువలో అడవి మల్లె ... అందంగా వుంది. నన్ను చేతితో రమ్మని సైగ చేసి నేను ముందుకు పది గజాల నడవగానే.

''రేత్రికి ఈడికే రండి బాబూ''

బాణంలా ... అడవి అందంలా పరుగుతీసింది. నా ఒంటరి తనం ఈ వెన్నెల ... ప్రేమలో నా ఓటమి... నాలో ఏదో పొందాలనే తపన. అనుమ మరి... ప్రేమంటే ఏంటో జవాబు చెప్పి ఒప్పించ లేక నిప్పుహోయుంగా, రోషంగా చూసే నిశ్వం లేదు... మనసు చేసే యజ్ఞంలో ప్రేమ సమిథలు లేకపోతే పోయినయి. కవీనం నిశ్వం చదివే మంత్రాలు కూడా లేవు.

అడవిమల్లె పిలుపు అందుకున్నాను...

నాలో ఏదో ఆందోళన... రాత్రి పది గంటలవు తోంది. తలచుట్టూ మఫ్లర్ చుట్టుకున్నాను.

''ఎక్కడికెళ్తున్నారు...?''

సమాధానం చెప్పడమేగాని ప్రశ్నలు వేయలేని చందమామ నన్ను మొదటిసారి ప్రశ్నించింది...

నాకు నవ్వొచ్చింది. అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకు లేదు... నిజాన్ని నమ్మేట్టు ఆమె లేదు.

''అయ్యో మీరు ఎగువకు ఎల్లొద్దు...''

నేను ఆశ్చర్యపోయాను. ఈ సంగతి ఎలా తెలిసిందా అని...

''ఏం''

''వద్దు... వద్దు'' చందమామ గొంతులో సన్నని వణుకు. ముఖంలోకి చూశాను. ముందుకు లాక్కున్న ఆ ముసుగులో నుంచి నేనేమీ చూడలేక పోయాను.

''అనవసర ప్రశ్నలు అడగకు... ఇంత రాత్రి దాకా నువ్వెందుకున్నావు...? నీవు పోయి భోజాని పంపు'' నా గొంతులో తెచ్చిపెట్టుకున్న కాఠిన్యం.

చందమామ గిరుక్కున వెనక్కి తిరిగింది. చిత్రం... అది రోషం నవ్వుకున్నాను.

బయటికొచ్చాను. కొంత ఎగువ పిల్ల ఒకవేళ నన్ను ప్రేమించిందేమో... ప్రేమ... ఇంత తపిస్తున్నాను. తీరా అది నాకు దొరికితే నేనేం చేస్తాను...? మెదడంతా శూన్యంగా అయిపోయింది- జవాబు లేదు... కాని సమాధానం తెలియని ఈ ప్రశ్న నాలో ఉద్వేగం రేపింది... ఏం చేస్తాను. ఎలా వుంటాను... శరీరమంతా స్పందన...

''అదుగో... అదుగో'' మనుష్యుల కేకలు... చటుక్కున నిలబడిపోయాను. ఆలోచనలలోనే వచ్చేశాను దాదాపు కొండ ఎగువకు...

నా చుట్టూ కర్రలతో, బరిసెలతో మనుష్యులు... క్రూరంగా చూస్తున్నారు.

రాబోయే ప్రమాదం నాకర్థం అయింది. నా చెయ్యి ఎవరో అకస్మాత్తుగా బలంగా పట్టుకున్నారు.

''ఎందుకురా అట్ల వస్తున్నారు... డాటరుబాబు దారి తప్పిండు...''

చందమామ ధైర్యంగా నా ముందుకొచ్చి నిలబడింది...

వాళ్ళు అనుమానంగా ముఖాలు చూసుకుంటున్నారు.

రెండు నిమిషాలు గడిచినయి. ఇహ భరించలేనట్టు చందమామ నాకభిముఖంగా తిరిగింది. ఆ ముఖంపై ముసుగు లేదు. నాకానుకున్నట్టు నిలుచున్న ఆ శరీరంలో కంపన నాకు లేని భయాన్ని తెచ్చిపెట్టింది. అనుకోకుండా నా చేతులు చందమామ చేతులు పట్టుకున్నాయి... అంతే... చందమామ తన చేతులతో నన్ను పూర్తిగా చుట్టేసింది...

''ఈ దొరకు నేను ఆన అయ్యానురా'' చందమామ ఈ మాట అని నా కాళ్ళ దగ్గిర సత్తువ లేనట్టు కూలబడిపోయింది. వాళ్ళు మళ్ళీ ముఖాలు చూసుకున్నారు. నెమ్మది, నెమ్మదిగా ఎగువకు ఒకళ్ళ తరువాత ఒకళ్ళు నిశ్శబ్దంగా వెళ్ళిపోయారు. నేను మతిపోయినట్టు నిల్చున్నాను.

''ఎందుకలా నా చుట్టుముట్టారు''

సమాధానం చూచాయగా తెలిసిన ప్రశ్న ఇది...

''చంపెయ్యడానికి''

''ఎందుకు?''

''ఆ పిల్ల మాట్లాడడం విన్నారంట...''

''ఐంటే''

''అందుకే కాపేశారు...''

అనుభవం కాని ఆపద నా మీద ఎలాంటి ప్రభావం చూపించలేదు. చెయ్యని తప్పుకు జీవితంలో మొదటిసారిగా ఈ చందమామ ముందు వెలాతెలాబోయాను. నాలో ఏదో కసి... కోపం... విరిచినట్టు సమాధానం చెప్పే ఈ పిల్ల మూగతనం నాలో ఏ మూలో వున్న ఆ కాస్త సహనాన్ని పోగొట్టింది. ఈ పిల్లని ఏదో ఒకటి అనాలని చాలా చాలా అనిపించింది.

''కళ్ళు అలా వున్నాయి... ఏడ్చావా... అయినా ఇలా అర్ధరాత్రి, అపరాత్రి నీ కాపలా ఏంటి నాకు?''

తెల్లబోయి చూసింది చందమామ. వెంటనే ఆ పిల్ల పిడికిళ్ళు గట్టిగా మూసుకుంది... రోషంగా చూస్తోంది.

ఎంత ధైర్యం... నాలో ఇంకా కోపం ఎక్కువైంది. నా సంస్కారం ఒక పక్కకు నెట్టి ''రేపటి నుంచి ఇక్కడికి రాకు... ఇదిగో ఈ డబ్బులు తీసుకొని పో... పాపం... నాకోసం ప్రాణాలు కూడా తెగించావు?''

అంతే... ఈ మాటతో చందమామ అక్కడే కూలబడింది. నా గుండెలదిరిపోయేట్టు నిశ్శబ్దంగా కుళ్ళి కుళ్ళి ఏడుస్తోంది. నా మీద నాకే అసహ్యం...

''ఏయ్... ఎందుకు'' నేనూ ఆ పిల్ల పక్కనే చతికిలబడ్డాను.

చేతులు రెండూ బలవంతంగా ముఖం మీద నుంచి తీశాను. కళ్ళు కుందేలు కళ్ళలా ఎర్రగా మెరుస్తున్నాయి. తెల్లని శరీరం వెన్నెల కాంతిలో పువ్వులాగా మెరుస్తోంది. నాలో చిత్రకారుడు

**ఇది నిజం**

**పాముకు వినేశక్తి లేదు. అయితే మనం నడిచేప్పుడు భూమిలో కలిగే ప్రకంపనాలు దాని చర్మాన్ని తాకినప్పుడు మాత్రమే మన ఉనికిని తెలుసుకోగలుగుతుంది.**

దిమ్మెరపోయినట్టు చూస్తున్నాడు.

"ఎందుకు... ఏ ఊరికే అన్నాను. నువ్వే ఒద్దనుకొనిలే" నేను ఓదారుస్తున్నాను.

తన చేతుల్ని పట్టుకున్న నా చేతుల్లో ముఖం దాచుకుంది ఒకే ఒక్క క్షణం... నన్ను వదిలి లేడిలా పరుగుతీసి వెళ్ళిపోయింది.

* * *

చందమామ మళ్ళీ రాలేదు. ఆ పిల్ల అభిమానవంతురాలు. ఆరోజు మళ్ళీ వెన్నెలొచ్చింది. మొండి ధైర్యం నాకిచ్చింది ఈ ఒంటరితనం. ఈ ఓటమి తట్టుకోవాలంటే నేనేదో సాహసం చెయ్యాలి. కొండ ఎగువకు వెళ్తాను. అక్కడ వాళ్ళు నన్నేం చేస్తారో చూస్తాను. చంపేస్తారా... పోనీ... రాత్రి రమ్మంటోంది. నా కాళ్ళు వెన్నెల దారుల్లో కొండ ఎగువకు పోతున్నాయి.

నడిచే నా కళ్ళకి బంధాలు...

చందమామ నా ఎదురుగా...

ఇరవై రోజుల నా ఆలోచనలకు, నా ప్రశ్నలకు సమాధానం నా ఎదురుగా... ప్రపంచంలో ఇంకెవరున్నారు...?

నేను ... చందమామ ... అంతే ... నా చేతులు ఆర్తిగా ... చందమామ నన్ను అల్లుకు పోయింది...

"నన్ను ... నన్ను ... ఇక్కడ ఎలా చూశావు?"

నా గుండెలో నుంచి పొంగుకొచ్చే ప్రేమధార నా గొంతుని కలవరపెడుతోంది. చందమామ నా చేతుల్లోంచి మెల్లగా జారి ఆకాశంలో తన వ్రేలితో చూపిస్తోంది ... నా కర్థం కాలేదు ... ఏంటి...?"

"నేను చందమామనయ్యా" సమాధానం ... నేను చిత్తరువైపోయాను ...

జగత్తంతా ఈ రాత్రి నిండిన వెన్నెల నా ఒక్కడి గుండెల మీద చందమామని మాత్రం వదిలేసింది ... నా చెవిలో చందమామ ఆశల ఊసులు ... మేఘంలో మెరుపులా, మబ్బుల్లో వానలా, చందమామా ... వెన్నెల్లా మేము ఏకమై పోయాము.

విశ్వం:

నన్ను అడవి ప్రేమించింది.

"ప్రేమంటే ఏమిటి...? అని నేనడిగితే నువ్వేది చెప్పినా కాదని వాదించే అసంతృప్తి ... ఆశ నాకు లేదు ఇప్పుడు. ఎడారి మొక్క వెన్నెల జల్లుల్లో తడిసిపోయింది, చిగిర్చింది. చందమామ స్పర్శతో చిగురించి పూలు పూస్తోంది...

మధ్యాహ్నేసరికి ... చందమామతో పచ్చని మైదానంలో హాయిగా వుంటాము.

"ప్రేమ ఇదేనా?" అని అడుగుతావేమో?

ఉత్తరం పూర్తి కాలేదు ... చివరగా వ్రాసిన వాక్యం నన్ను కంపింపచేసింది. నా అన్వేషణకి ఇంకా



కవిత: మమ్మీ! మా టీచర్‌కి దేవుడంటే చాలా భక్తి తెలుసా?

తల్లి: ఆ సంగతి నీకెలా తెలుసమ్మా?

కవిత: మరేమో నేను జవాబులు చెప్పినప్పుడల్లా "ఓ మైగాడ్" అంటుంటారు.

ముగింపు లేదా ... ఇంత సంతృప్తిగా వున్న నాకు విశ్వాన్ని ప్రశ్నించాలనే మనసు నా కెక్కడి నుండి వచ్చింది ...? కలం నా చేతుల్లోంచి జారిపోయింది. మెల్లిగా లేచి కిటికీ దగ్గరగా నిల్చున్నాను ... చందమామ పచ్చికలో పొర్లాడుతుని (నా చిత్రాలు) చూస్తోంది ... చందమామ నా బొమ్మలు చూసే తీరు చాలా ముచ్చటగా వుంటుంది నాకు ... దగ్గరగా చూస్తుంది ... దూరంగా పెట్టి చేతులు వెనక్కి పెట్టుకుని చూస్తుంది ... అర్థనగ్నంగా వున్న చిత్రాల్ని ఓరగా చూసి విసురుగా ఒక పక్కకు నెట్టేస్తుంది ... కొన్ని ప్రేమ చిత్రాలు రెప్పవేయకుండా చూస్తూ అలాగే గంటల తరబడి చూస్తుంది ... నా చిత్రాలు ఎవరు చూసినప్పుడూ, ఏ ఆర్ట్ ఎగ్జిబిషన్‌లో బహుమతులు గెల్చుకున్నప్పుడు కూడా నాకింత సంతృప్తి కలగలేదు ... నా చిత్రాలు ఎలా వున్నాయి? అని అడిగితే చాలు చందమామ బుగ్గలు ఎర్రబడిపోతాయి ... తను చెప్పినట్లు ఇంకో పది రోజుల్లో చందమామతో నాకు (పెళ్ళి) అవుతుంది.

నా చేతుల్లో గువ్వలా ఒదిగిపోతూ నా చెవిలో ఏవీ వినపడనట్లుగా ... అమృతపు సోనలా ఒక్కొక్క మాట చెప్పే చందమామ పగలు ... ఇలా ఏది అడిగినా బుగ్గలు ఎర్రపడిపోగా నా ప్రశ్నకి సమాధానం చెప్పదు...

*

నేను ... చందమామ చిత్రం ప్రారంభించి దాదాపు నెల రోజులయింది ... ఈ చిత్రాన్ని గీయటానికి అడవిలో నేను ఎన్నుకున్న ప్రదేశాన్ని వర్ణించడానికి నేను కవిని కాను ... వర్ణనాతీతమైన ఈ అడవి అందం ... విశృంఖలం ... గాంభీర్యం ... నా ఎదురుగా చందమామ ... ఇవి నన్ను పూర్తిగా మైమరపించి ఉన్మత్తుణ్ణి చేసినాయి ... ఎక్కడో ఆకాశం నుండి దుమికే సెలయేటి సన్నని హోరు ... ఆ నీళ్ళలో నల్లటి రాయి మీద చందమామ ... హఠాత్తుగా చూస్తే ఎక్కడో అంతు తెలియని పర్వతాల్లో పుట్టి ప్రవహించే సెలయేటి పాపలా ... చందమామ. నేనలా దీక్షగా చూస్తుంటే చందమామ బుగ్గలు రెండూ ఎర్రబడిపోతాయి ... ఎర్రటి పెదాలు కొంచెం విడివడి తడితో తళతళ మెరుస్తుంటాయి. ప్రేమతో కళ్ళు దీపాల్లా వెలుగుతుంటాయి.

గత రెండు రోజులుగా నేను ఏకాగ్రతతో చిత్రాన్ని గీస్తున్నాను.

"అడవి కదా బాబూ ... ప్రమాదం పొంచి వుంటుంది. బంగళా దగ్గరగా వేసుకోకూడదా బాబూ?" అంటూ మధ్యలో టీ తీసుకొచ్చే భోజా గాభరా పడుతుండేవాడు.

"చందమామ వుందిగా ... అయ్యకేం కాదు ... రాతి మీద ముగ్ధలాగా కూర్చున్న చందమామ సమాధానం ఇది ... ఆ రోజు చిత్రం పూర్తి అయింది. మనస్సు తనను చేసి ఆత్మ సాక్షాత్కారం పొందినంత తన్మయంగా ... పరవశంగా వుంది. చిత్రం క్రింది చందమామ" అని అందంగా వ్రాస్తున్నాను....

హఠాత్తుగా నా కళ్ళు కొంచెం దూరంలో వున్న నిలువెత్తు పొదలలో నుండి పచ్చగా మెరిసే రెండు కళ్ళని చూశాయి వణికిపోయాను. నా గొంతులో నుంచి సన్నని కేక వచ్చిందో, రాలేదో ... గుబురుగా వున్న పొదను దాటుకుని ఒక్క అంగలో నా మీదికి దుమికింది పులి. ప్రతిఘటనకు సిద్ధంగా లేని నేను స్థాణువులా నిలబడిపోయాను ... ఒక్క క్షణంలో ... నీళ్ళలో బొమ్మలా కూర్చున్న చందమామ మెరుపులా పరుగెత్తి పులి ఎదుట నిలిచింది. పులిని అదిలించింది ... అంతే గుండెలు పేలా నేను గావుకేక పెట్టి స్పృహ తప్పిపడిపోయాను.

*

ఆసుపత్రిలో గాయాలకు కట్లతో వున్న నన్ను విశ్వం వచ్చి పలకరించాడు. అతని కళ్ళల్లో నీళ్ళు ... నా చేతులు విశ్వం చేతులను గట్టిగా పట్టుకున్నాయి.

ప్రేమ వెన్నెల జల్లు కురిపించిన నా చందమామను రాహువు కబళించిందని విశ్వం విషాదవదనంతో చెప్పాడు.

ఈ లోకమే చీకటి మయంగా అన్పించింది నాకు. ఇక ఈ జన్మలో నేను 'ప్రేమ'ను అన్వేషించలేను... నా బ్రతుకంతా అమావాస్య చీకటే...

నా పరిస్థితిని అర్థం చేసుకున్న విశ్వంతో నిదానంగా అన్నాను ... ప్రేమంటే ఏమిటి? అని ఎప్పుడూ అడగను అన్నాను వణికే పెదాలతో ...

నా మనస్సంతా 'చందమామ' జ్ఞాపకాలతో మూల్గుతోంది. (సమాప్తం)

**ఇదినిజం**

ప్రపంచంలో నూటికి సగం మంది మహిళ లున్నా మూడింట రెండు వంతుల గంటలు (మొత్తంలో) పనిచేస్తున్నప్పటికీ ఆదాయంలో మాత్రం కేవలం పదో వంతు మాత్రమే పొందగలుగుతున్నారు.